# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు


## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి






**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ద్వారా లబ్ధిదారులు తమ సొంత ఇంటి నిర్మాణంలో పాల్గొని, 90 రోజుల పాటు రోజుకు సగటున రూ. 300 చొప్పున వేతనం పొందవచ్చు. ఒక్కో కుటుంబానికి అదనంగా రూ. 27,000 వరకు లభించనుంది. ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చే రూ. 5 లక్షల ఆర్థిక సహాయానికి ఈ ఉపాధి హామీ వేతనం అదనంగా జతకానుంది. జాబ్ కార్డు కలిగిన లబ్ధిదారులు ఈ ప్రయోజనం పొందవచ్చు. కలెక్టర్లు, ఎంపీడీవోలే నేరుగా లబ్ధిదారులను గుర్తించి 90 రోజుల పనిని మంజూరు చేసే అధికారం కల్పించారు.


సంపుటి : 01 | సంచిక : 241 | వరంగల్ | మంగళవారం, 23 జూన్ 2026 | పేజీలు : 02


### వెటా ప్రారంభోత్సవానికి రావాలని..

# కవితకు ఝాన్సీరెడ్డి ఆహ్వానం



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** మహిళల సాధికారత, అభివృద్ధి నాయకత్వ వికాసం లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (WETA) ఇండియా ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని WETA ఫౌండర్ చైర్మన్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతి కోసం అమెరికాలో విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న WETA సంస్థ ఇప్పుడు భారతదేశంలో తన కార్యక్రమాలను ప్రారంభించబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా రాజకీయాలకు అతీతంగా నిర్వహించబడుతుందని, అన్ని వర్గాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, మహిళల సాధికారతకు దోహదపడే ప్రతి కార్యక్రమం సమాజ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ, వారికి మరింత ఆత్మవిశ్వాసాన్ని కల్పించే దిశగా WETA చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మహిళల పురోగతికి అంకితభావంతో పనిచేస్తున్న WETA ఇండియా కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రారంభోత్సవ కార్యక్రమానికి తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 24వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో WETA ఇండియా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళలు, సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారు.




## మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు చిత్తు

### జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్

**పాలకుర్తి వాణి, జనగామ :** మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు చిత్తవుతుందని,ఇలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ సూచించారు. సోమవారం ధర్మకంచ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. అంతే కాకుండా కుటుంబాలకు దూరం అవుతూ తల్లిదండ్రులకు శోకాన్ని మిగిలిస్తున్నారని చెప్పారు. వీటి ప్రభావం సమాజంపై ఎంతో పడుతుందన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు ,చెడు స్నేహాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి మంచి భవిష్యత్ ఎంచుకోవాలన్నారు. మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారు సరైన కౌన్సెలింగ్,కుటుంబ సభ్యుల సహకారంతో పునరావాస కేంద్రాల ద్వారా పూర్తిగా కోలుకుని మంచి జీవితాన్ని గడపవచ్చని వివరించారు. జిల్లాలో ఎక్కడైనా మాదకద్రవ్యాల క్రయ విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని,ప్రతి విద్యార్థి తన కుటుంబ సభ్యులు,స్నేహితుల్లో కూడా అవగాహన కల్పించి మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జనగామ సీఎం సత్యనారాయణ రెడ్డి,ఎస్సై చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 23 జూన్ 2026





# సమాజ సేవలో లభించేది సంతృప్తి

■ ఆబాద్ క్లబ్ వేడుకలో

## జిల్లా గవర్నర్ డా. ఆర్య

**పాలకుర్తి వాణి, జనగామ :** సమాజంలోని అవసరార్థులైన తోటి మానవులకు సేవ చేస్తే లభించే సంతృప్తి వెలకట్టలేమని 320 ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు. ఆదివారం సాయంత్రం జనగామలోని మార్కండేయ దేవాలయ ఫంక్షన్ హాల్ లో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ 36వ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్లబ్ ప్రస్తుత అధ్యక్షుడు కారంపూడి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ ఆర్య మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో గత మూడున్నర దశాబ్దాలుగా లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సభ్యులు చేస్తున్న సేవలను కొనియాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా గవర్నర్ ఎలెక్ట్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి, క్లబ్ 36 వ అధ్యక్షుడు లయన్ వనమాల సోమయ్య, ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ పుట్ట హరికిషన్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. కొండపల్లి సుధాకర్ రెడ్డి, క్లబ్ కు చెందిన పూర్వ జిల్లా గవర్నర్లు డా డి. లవ కుమార్ రెడ్డి, కన్న పరశురాములు ప్రసంగించారు. సెకండ్ వైస్



జిల్లా గవర్నర్ లయన్ రేవూరి రమణారెడ్డి, జిల్లా క్యాబినెట్ కోశాధికారి చొప్పరి సోమయ్య, గ్యాట్ జిల్లా లీడర్స్ ఏ. బిక్షపతి, వి. శారద, టి. వెంకట రెడ్డి, క్రిష్ణ జీవన్ బజాజ్, కానుఘంటి సుభాస్, జోన్ చైర్మన్ కన్న శ్రీనివాస్, ఏరియా లీడర్ కే. రాజశేఖర్ రెడ్డి, లయన్ నాయకులు ఫజ్జూరి గోపయ్య, జయహరి, నాగబండి రవీందర్, కుర్రెముల యాదగిరి, దోర్నాల వెంకటేశ్వర్లు, శ్రీరాం శ్రీనివాస్ టి. వెంకట నారాయణ, టి. వెంకట మల్లా రెడ్డి, టి కృష్ణారెడ్డి, రావెల రవి, బి. మల్లేశం, టి. విశ్వేశ్వర్ రావు, వీరభద్ర రావు, డా. పి. కిరణ్ కుమార్ డా. డి. అజిత్ కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

### జనగామ ఆబాద్ క్లబ్

### నూతన కార్యవర్గం

అధ్యక్షునిగా వనమాల సోమయ్య జనగామ ఆబాద్ క్లబ్ 35 వ కార్యవర్గ సభ్యులు గా క్రింది వారు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా వనమాల సోమయ్య, తక్షణ పూర్వ అధ్యక్షుడు ఎల్ సి ఐ ఎఫ్ చైర్మన్ గా కారంపూడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మాజీద్ అప్సర్, పానుగంటి రామ్మూర్తి కార్యదర్శిగా రేనుకుంట కృష్ణ, సంయుక్త కార్యదర్శిగా పులుగం సురేష్ కుమార్, కోశాధికారిగా బి. వీరయ్య, జిఎస్టి చైర్మన్గా కె, రాజశేఖర్ రెడ్డి, జిఎంటి చైర్మన్గా ఫజ్జూరి లక్ష్మీనరసయ్య, ఐటీ చైర్మన్ గా చిర్ర ఉపేందర్ రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా పబ్బా చంద్రశేఖర్, మార్కెటింగ్ చైర్మన్గా అల్లాడి ప్రభాకర్ రావు, పి.ఆర్.ఓ గా టి. వెంకట మల్లారెడ్డి, డైరెక్టర్లుగా రామిని శ్రీనివాసులు ఇ. ప్రభాకర్ రెడ్డి, ఎల్. శంకర లింగం, అవధూత శ్రీనివాస్, కొడితాల సురేశ్, ఏ. ప్రభాకరా చారి, దిడిగం అంజయ్య, తమ్మిశెట్టి మల్లికార్జున్, మాదంశెట్టి అశోక్, బచ్చు రమేశ్, టైల్ ట్విస్టర్ గా నాగబండి రవీందర్, లయన్ టామర్ గా అల్లాడి మహేశ్వర్ లు ప్రమాణ స్వీకారం చేశారు.

# ప్రజావాణికి వినతుల వెల్లువ

**పాలకుర్తి వాణి, జనగామ :** సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వినతిపత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులను తీసుకుంటూ వారి సమస్యల తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్‌లో లేకుండా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పారదర్శకంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అర్జీలను త్వరగా పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం (518) దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.ఈరోజు ప్రజావాణికి వచ్చిన కొన్నింటి దరఖాస్తుల వివరాలిలా ఉన్నాయి.జిల్లా కేంద్రంలోని 23వ వార్డుకు చెందిన ఆర్. సంతోషిని, తమకు ఎటువంటి ఇందిరమ్మ ఇల్లు లోను రాలేదని, ప్రజాపాలన దరఖాస్తు ఇంతవరకు ఆన్లైన్ కాలేదని, కావున ప్రజాపాలన దరఖాస్తు ఆన్లైన్ చేసి ఇల్లు ఇప్పించగలరని మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు.ఖిలాషాపురం గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన జిట్టే శోభ, తన 6 ఎకరాల 20 గుంటల భూమికి గాను పట్టా పాసుబుక్కులో 4 ఎకరాల 24 గంటలు మాత్రమే నమోదైందని, ఇంకా రెండు ఎకరాల భూమి రికార్డు నమోదు కాలేదని, ఈ మేరకు ఆ రెండు ఎకరాల భూమిని పట్టాదారు పాసుబుక్కులో నమోదు చేయుటకు విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు చేసియున్నారు.బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మల్లవరం బుచ్చిరెడ్డి, రెవెన్యూ పరిధిలో గల తన సొంత భూమి ఒక ఎకరం 21 గుంటలు, 9 గుంటలు, 20 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నారు. ఈ విషయమై ఆ పట్టాను రద్దు చేసి, తన పేరు మీదకు భూమిని పట్టా చేయగలరని ప్రార్థిస్తూ ఆర్జీ ద్వారా కోరారు. చీటూర్ గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన ఎస్. అనూష, చాలా పేదరాలు అని, కూలీ పని చేసుకుంటుందని, తన గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 1లో ఆయా పోస్టు ఖాళీగా ఉందని, తనకు ఏ ఆధారం లేదని, ఆర్థికంగా బలహీనురాలని, కావున అంగన్వాడీ ఆయా పోస్టు మంజూరు చేయుట గురించి దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈవో రంగా రావు, డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలి

## మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

**పాలకుర్తి వాణి, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వొర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ జిల్లా అబ్కారి శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ జి.సరిత కు పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరుతూ మోకుదెబ్బ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలోప్రమాదవషాత్తు తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన, తీవ్రంగా గాయపడిన గీత కార్మికులకు చెలించాల్సిన ఎక్స్ గ్రేషియా ఏడు కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉండన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మూడేళ్లుగా తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన వారికీ బీసీ కార్పొరేషన్ నుంచి ఇచ్చే 25 వేలు, గాయపడిన గీత కార్మికులకు ఇచ్చే హాస్పిటల్ ఖర్చులు పదిహేను వేలు చెల్లించడం లేదన్నారు. వీటితో పాటు అబ్కారి శాఖ నుండి ఇచ్చే ఎక్స్ గ్రేషియా ఇవ్వడం లేదని




రమేష్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్, అబ్కారి శాఖ నుండి పెండింగ్ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గొప్పగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి శీలం వీరన్న గౌడ్, నాయకులు కందుకూరి వెంకటేశర్లు (బాబు )గౌడ్, సట్ల సురేష్ గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో చోరీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఓకే ఆలయంలో వరుసగా గుర్తు తెలియని వ్యక్తులు చోరీ కి పాల్పడిన సంఘటన జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో పట్టపగలే మరొక్కసారి చోరీ జరిగింది. ఆలయ కింది రూము తలుపులు మరొక్కసారి దొంగలు పగలగొట్టారు. ఆలయంలోని స్వామివారికి చెందిన దాదాపు 100 కలశాలు, 45 దీపం కుందులు (రాగి, ఇత్తడి) వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు.రెండు రోజుల్లో మూడు సార్లు ఒకే దేవాలయంలో దొంగతనం జరిగింది. ఆలయంలో చోర్ కి పాల్పడిన సంఘటనపై ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341